క్లుప్తంగా

శిరిగిరిపాడులో వరుణ యాగం



వెల్దుర్తి: మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో వర్షాలు కురవాలని గ్రామస్తులు వరుణ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి మండలంలో వర్షాలు కురవకపోవడంతో రైతులు పంటలు వేసుకోకుండా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇందునిమిత్తం గ్రామస్తుల ఆధ్వర్యంలో వరుణ యాగం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. గత వారం రోజుల నుంచి శివాలయంలో ఏకోనామం భజన కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు మరుమాముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో 30 మంది బ్రాహ్మణులతో ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో వరుణ యాగం అత్యంత వైభవంగా జరిగింది. శనివారం స్వామి వారి కళ్యాణం, మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వరుణయాగం నిర్వహిస్తే వర్షాలు పడతాయన్న నమ్మకంతో ఈ యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

21న రాష్ట్ర మహాసభ

గురజాల : ఏపీ ఎన్జీఓ 21వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం అసోసియేషన్ తాలూకా అధ్యక్షుడు ఉన్నం హనుమంతరావు అన్నారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 21,22 తేదీల్లో విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరుగు సభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటారన్నారు. ఉద్యోగ సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరా దిశగా తీసుకువెళ్లడానికి అవకాశం లభించిందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయం ఏఓ శనగల శివనాగిరెడ్డి, అంకమ్మరావు, నాగరాజు, లక్ష్మీనారాయణ, అల్లం శ్రీనివాసరావు, జక్కా మల్లిఖార్జునరావు, తదితరులున్నారు.

గంగలకుంటలో దివ్యాంగురాలు అదృశ్యం

వెల్దుర్తి: మండలంలోని గంగలకుంటలో ఓ దివ్యాంగురాలు గత 15 రోజుల క్రితం అదృశ్యమైనట్లు స్థానికుల ద్వారా తెలిసింది. గ్రామానికి చెందిన మంగమ్మ అనే దివ్యాంగురాలు గ్రామంలో 15 రోజుల నుంచి కనిపించకపోవడంతో ఆమెను బంధువులే హత్య చేసి ఉంటారని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈమె కోసం ఎంత వెతికినప్పటికీ కనిపించకపోవడంతో శుక్రవారం మాచర్ల రూరల్ సీఐ షేక్ షమీముల్లా, ఎస్ఐ వి శ్రీహరిలు మండలంలో విచారించినట్లు తెలిసింది. ఈ విషయం పై వెల్దుర్తి ఎస్ఐ వి శ్రీహరి ని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఫోన్ అందుబాటులో లేదు.

7 వరకు విద్యుత్ ఉద్యోగులు ఖచ్చితమైన పనివేళలు

నరసరావుపేట: విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు తమ అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నుంచి సోమవారం 7వ తేదీ వరకు ఖచ్చితమైన పని వేళలు (వర్క్‌టు రూల్) పాటిస్తారని డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.ఏడుకొండలు శుక్రవారం వెల్లడించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30వరకు మాత్రమే పనిచేస్తారన్నారు. పనివేళలు దాటి న తర్వాత విద్యుత్ సరఫరా ఆగితే తదుపరి పనివేళల్లో మాత్రమే ఆ సమస్య పరిష్కరించబడుతుందన్నారు. ప్రజలు, వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని...

యడ్లపాడు: బైక్ స్కూటీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలకలూరిపేట నుంచి గుంటూరు వెళ్లే క్రమంలో యడ్లపాడు మండలం వంకాయలపాడు హైవేపై బైక్, స్కూటీలు ఢీకొన్నాయి. బైక్‌పై ఉన్న షేక్ అలి, గౌసియాలకు స్వల్పగాయాలు కాగా, స్కూటీపై ఉన్న షబానకు కాలికి తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు షబానా కాటూరు మెడికల్ వైద్యశాలకు తరలించారు.

గ్యాస్ లీకై పూరిల్లు దగ్ధం

నాదెండ్ల: వంట గ్యాస్ లీకై పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మండలంలోని సాతులూరు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడు తాటిగిరి ప్రకాశరావు కథనం ప్రకారం.. ఉదయం 7 గంటల సమయంలో ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. దీంతో చూస్తుండగానే పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోని సామగ్రి, దుస్తులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.2 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు వాపోయాడు. సమాచారం తెలుసుకున్న నరసరావుపేట అగ్నిమాపక దళ అధికారి ఎంవీ సుబ్బారావు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. స్థానిక వీఆర్వోలు మురళీకృష్ణ, అంజలి వివరాలు నమోదు చేసుకుని బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందించారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



పట్టణంలోని 5వ వార్డులో లబ్ధిదారులకు పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: రాష్ట్రంలో ప్రతి అర్హత కలిగిన పేద కుటుంబానికి మేలు చేయటమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, అందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాలకు వేల కోట్లరూపాయలు కేటాయించి ప్రతి పేద కుటుంబానికి అందించడం జరుగుతుందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 5వ వార్డు సచివాలయ పరిధిలో వార్డు కౌన్సిలర్ కలివెల జ్యోతి కిషోర్, గ్రామ సచివాలయ కన్వీనర్ పూజల రామయ్య, అంజిరెడ్డిల ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ అన్నీ వర్గాలకు మేలు చేసే ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గుంటూరు రోడ్డులోని చెన్నకేశవ నగర్ కాలనీలో ప్రతి ఇంటికి తిరుగుతూ లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా చేకూరిన పథకాలను వివరించి కరపత్రాలను అందించారు. రాబోయే రోజుల్లోనూ ప్రతి కుటుంబానికి మేలు జరగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కే మద్దతు పలకాలని లబ్ధిదారులకు వివరించారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి కుటుంబానికి అందుతున్న మేలు గురించి ఆయన వివరించారు. ఈ వైఎస్సార్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాత్రి 6గం''ల నుంచి 10.30గం''ల వరకు వందలాది మంది ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తుంటే తెలుగుదేశం పార్టీ వారు అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులకు సైతం వారి ఖాతాల్లో నేరుగా నగదు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నేటి వరకూ వారి ఖాతాల్లో చూసుకుంటే వారికే తెలుస్తుందన్నారు. అభివృద్ధి చేస్తున్నది ఎవరో ప్రజలందరికీ తెలుసునన్నారు. అర్హులై ఉండి పథకాలు రాని వారు ఉంటే పథకాలు మంజూరు చేయించే బాధ్యత తనదేనని పీఆర్కే అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, మున్సిపల్ మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, అబ్దుల్ జలీల్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పోలూరి నరసింహారావు, మాచర్ల చిన ఏసోబు, యాదవ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, గ్రీనరీ అండ్ బ్యూటీషియన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పలపాటి జాని, లెదర్ కార్పోరేషన్ డైరెక్టర్ బూదాల మరియమ్మ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావుతో పాటు, కౌన్సిలర్లు పోలా శ్రీను, మస్తాన్, షేక్ కరిముల్లా, దస్తగిరి, గట్ల కోటిరెడ్డి, షేక్ సుభాని, ఎం శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ ఇంజమూరి రాణి మోషే, వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు వెంకట రమణ, అంజిరెడ్డి, కంభంపాటి అమర్ పాల్గొన్నారు.

సంక్షేమం..అభివృద్ధి ప్రతి గడపకు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



సంక్షేమ పథకాల కరపత్రాలు లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సంక్షేమం.. అభివృద్ధి ప్రతి గడపకు వస్తోందని, ఈ ప్రభుత్వం పనితీరుపై ప్రజలు సంతోషంగా ఉన్నారని గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మండలంలోని ముత్యాలంపాడులో ఎమ్మెల్యే కాసు శుక్రవారం చేపట్టారు. మొదటి రోజు ప్రతి గడపకు ఎమ్మెల్యే కాసు వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. ప్రతి నెల మొదటి తేదీనా కన్నబిడ్డలా పింఛన్ ఇంటికి వచ్చి ఇచ్చే ఏర్పాట్లు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చల్లగా ఉండాలని పలువురు పింఛన్‌దారులు ఎమ్మెల్యే కాసుతో అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ..దేశ, రాష్ట్ర రాజధానుల్లో ఉండే సచివాలయం వ్యవస్థను గ్రామాల్లోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యంను సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే తెచ్చామని, సచివాలయం వ్యవస్థ ద్వారా అవినీతి, లంచాలకు తావులేకుండా పారదర్శకమైన పాలనా అందిస్తున్నామని ఆయన చెప్పారు. గ్రామ వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతినెల ఇంటికే పింఛన్ నగదుతో పాటుగా సంక్షేమ పథకాలు చేరుతున్నాయని, సచివాలయం, వలంటీర్ వ్యవస్థల పనితీరును ప్రజలు మెచ్చుకుంటున్నారని ఎమ్మెల్యే కాసు అన్నారు. ఏపీలో జరుగుతున్న పాలనను అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, మన రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలను అన్ని రాష్ట్రాల్లో కూడా అమలు చేసేందుకు ఆయా రాష్ట్రాల సీఎంలు ఆలోచన చేస్తున్నారని ఎమ్మెల్యే కాసు తెలిపారు. ప్రజలు పాలించే అవకాశాన్ని తమకు ఇవ్వడం సంతోషంగా ఉందని, ప్రజలు ఇచ్చిన ఈ అవకాశం ద్వారా ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కాసు పేర్కొన్నారు. ఎన్నికలకు ఇంకా 9 నెలల సమయం ఉందని, తాము ఇప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు వస్తున్నామే తప్ప ఓట్ల కోసం కాదన్నారు.

తమ హయంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలు చూస్తున్నారని, ప్రజల ఆశీస్సులు తమకు మెండుగా ఉన్నాయని ఎమ్మెల్యే కాసు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల కృష్ణకుమారి, ఎంపీపీ కటకం జయశ్రీ, మాజీ జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొట్టిముక్కల పెదహనిమిరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, సర్పంచ్ నెమలికొండ వెంకటచారి, ఎంపీటీసీ పొస వెంకటనాగయ్య, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, గ్రామ కన్వీనర్ మేడా తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు వెంకటరెడ్డి, బాసిపోగు రాంబాబు, శ్రీనివాసరావు,. ఎస్సీసెల్ మండలశాఖ అధ్యక్షుడు బాసిపోగు మరియబాబు, నాయకులు గొట్టిముక్కల మట్టారెడ్డి, గొట్టిముక్కల వెంకటరెడ్డి, నాగిరెడ్డి, యరవెద సైదారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న పార్టీ నేతలు

పిడుగురాళ్ల: వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. పట్టణంలోని 17వ వార్డులో వైఎస్సార్ సీపీ కార్యకర్త పోలేపల్లి ఆదాం అనారోగ్యంతో మృతి చెందగా గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆదేవాల మేరకు వైఎస్సార్ సీపీ నాయకులు పరామర్శించి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈసందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని ఉన్న ప్రతి కార్యకర్తను వైఎస్సార్ సీపీ గుర్తు పెట్టుకుందని తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు 17వ వార్డు ఇన్‌చార్జి గొట్టిముక్కల పవన్‌రెడ్డి, కౌన్సిలర్ పసుపులేటి ఆనంద్‌బాబు, టౌన్ యూత్ ప్రెసిడెంట్ మందా సుధీర్, వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాలు గంధం సంతమ్మ, దేగల యోహాన్, పసుపులేటి అనిల్‌కుమార్, గంధం రాజు, గంధం పేరయ్య, కటేపల్లి చిన్న గోపి, దోమల స్వామి, నర్రా మరిబాబు, దోమల అశోక్ తదితరులు ఉన్నారు.

ఆగస్టు 7న మండల డే

మాచర్ల: పట్టణంలోని బీసి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల ఆగస్టు 7న మండల డే ని ఘనంగా నిర్వహించనున్నట్లు నియోజక వర్గ నాయకులు నాగరాజు యాదవ్ తెలిపారు. మండల కమిషన్ ఆధారంగా బీసిలు ఎంతో లబ్ధి పొందారని ఆయన సేవలు కొనియాడుతూ ఆగస్టు 7న మండల డే జరుపుకుందామని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

కంటి వైద్య శిబిరం



మాచర్ల: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం ఉదయం 67 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు డ్యా× రామలింగారెడ్డి మ్యాక్సి విజన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో రిటైర్డ్ తహసీల్దార్ నందా నర్సింహ్మయ్య, రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ గాదె రామకృష్ణారావు, సభ్యులు ఆధ్వర్యంలో డ్యా× హరిత వైద్య పరీక్షలు చేసి కంటి వైద్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన నిర్వహించారు. అనంతరం ఉచితంగా మాచర్ల, నర్సరావుపేట కంటి ఆసుపత్రుల్లో రిటైర్డ్ ఉద్యోగులు, హెల్త్ కార్డులు కలిగిన వారికి ఉచిత వైద్య పరీక్షలు అందించడం జరుగుతుందన్నారు.
ఈ సందర్భంగా పలువురికి ఉచిత కంటి పరీక్షలు చేసి మందులు అందించారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఆయా వైద్యశాలలకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ నాయకులు డిఎస్ నాగేశ్వరరావు, గాలిబ్ సాహెబ్, ఫ్రాంక్లిన్, పాపిరెడ్డి, రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌బీకే సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మాచర్ల రూరల్: ఆరుగాలం శ్రమించే రైతన్నలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆర్‌బీకేల్లో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నట్లు ఏడీఏ శివకుమారి తెలిపారు. శుక్రవారం మండలంలోని కంభంపాడు గ్రామంలో ఆర్‌బీకే కేంద్రంలో రైతుల శిక్షణ కేంద్రంలో ఆమె మాట్లాడారు. రైతుల కోసం ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు అందరికీ కాకుండా సబ్సిడీ పై నాణ్యమైన విత్తనాలు అందజేస్తున్నట్లు చెప్పారు. రైతులకు అవసరమైన, విలువైన సలహాలు అందించేందుకు నిపుణులు ఆర్‌బీకే సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పంటలను పండించే రైతన్నలు ఆర్‌బీకేల సేవలను పంచుకోవాలని కోరారు. 50 శాతం సబ్సిడీతో విత్తనాలు అందజేస్తున్నామని, రైతులు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ జగదీష్ రెడ్డి, ఏఓ లక్ష్మారెడ్డి, ఏఈఓలు అభిషేక్‌వర్మ, మార్కండేయులు, ఎంపీఈఓలు నాగలక్ష్మి, అనిల్, ప్రతాప్, అనురాధ, రైతులు పాల్గొన్నారు.

పశువైద్యశాల అభివృద్ధికి కృషి

ఎంపీపీ దాసరి చౌడేశ్వరి



మండల ప్రత్యేక అధికారితో కలిసి పశువైద్యశాలను పరిశీలిస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

రెంటచింతల: స్థానిక పశు వైద్యశాల అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ నుంచి రూ. 2లక్షల నిధులు కేటాయించేందుకు కృషిచేస్తామని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి అన్నారు. శుక్రవారం పశువైద్యశాలను వారు జిల్లా పశుసంవర్థక అధికారి డా.జి.కాంతారావు, డిప్యూటీ డైరెక్టర్ డా.సీహెచ్ నర్సింహులతో కలిసి పశువైద్యశాలను పరిశీలించి మాట్లాడారు. జిల్లా పరిషత్ ద్వారా మంజూరు చేయించే నిధులతో పశువైద్యశాల ముందు ఉన్న డ్రైనేజ్ సమస్య, పశువైద్యశాలలో నెలకున్న అపరిశుభ్రత నిర్మూలనకు, పశువైద్యశాలలో ఉన్న మైనర్ పనులను చేపట్టి అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖద్వారా అందించే సంపూర్ణ సమీకృత దాణా, ఛాఫ్ కట్టర్‌లను రాయితీపై మండలంలోని రైతులకు రైతుభరోసా కేంద్రాల ద్వారా అందజేయాలని జిల్లా అధికారులకు విన్నవించారు. మిని గోకులాలు పథకానికి సంబంధించిన సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని మండల ప్రత్యేక అధికారి యల్లా మహాలక్ష్మి అన్నారు. అనంతరం పశువైద్యశాలలో ఉన్న రికార్డులను తనిఖీచేసి పశువర్ధక శాఖద్వారా అందిస్తున్న పథకాలను రైతులకు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా..లేదా అని అధికారులు పరిశీలించారు.

గర్భిణులు, బాలింతలకు పోషకాహారం



గర్భిణులు, బాలింతలకు టేక్ హోం పోషణ కిట్స్ అందజేస్తున్న ఎంపీపీ

బొల్లాపల్లి: వైఎస్సార్ సంపూర్ణ పోషణలో మండలంలోని గుమ్మనంపాడు, షోలాయపాలెం అంగన్‌వాడీ కేంద్రాల్లో టేక్ హోమ్ రేషన్ కిట్లను శుక్రవారం అందజేశారు. ఎంపీపీ బత్తిరాములు చేతులు మీదుగా గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. బియ్యం, కందిపప్పు, నూనె, కోడిగుడ్లు, పాలు, రాగిపిండి, అటుకులు, వేరుశనగ చిక్కీ, బెల్లం, కర్జూరాలు వంటివి పోషణలో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యదాయకమని ఎంపీపీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల వద్దకు రాకుండానే ఇంటికి రేషన్ అందజేయడం సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ షేక్ జిలానీ బాషా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇ.శ్రీదేవి, సచివాలయ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలంలో...

రొంపిచర్ల: మండలంలోని కొనకంచివారిపాలెం, మర్రిచెట్టుపాలెం, ఎడ్వర్డ్‌పేట, రొంపిచర్ల, సంతగుడిపాడు, గోగులపాడు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కొనకంచివారిపాలెం గ్రామంలో నిర్వహించిన వారోత్సవాల్లో ఆ గ్రామ సర్పంచ్ పునుగోటి నాసరరావు పాల్గొని టేక్ హోం రేషన్ సరుకులను అందజేశారు. ప్రభుత్వం బాలింతలు, గర్భిణులు, చిన్నపల్లిల కోసం పలు సౌకర్యాలు కల్పించిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మర్రిచెట్టుపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, హెల్త్ సూపర్‌వైజర్ అమరోజు గోవిందయ్య, ఎడ్వర్డ్‌పేటలో సర్పంచ్ జిడ్డు ఎర్రయ్య, అంగన్‌వాడీలు వి.పద్మ, కె.అరుణ, ఏఎన్ఎంలు తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

ఉద్యమంలో భాగస్వామ్యం కావాలి

శావల్యాపురం: ఎస్సీ వర్గీకరణ సాధించే పోరాటంలో భాగస్వామ్యం అయి తమ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఎంఆర్‌పీఎస్ వినుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మల్లావరపు రాజశేఖర్ అన్నారు. మండలంలోని కారుమంచి గ్రామం ఎస్సీ కాలనీలో మండల, గ్రామ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈనెల రెండవ వారంలో తెలంగాణా రాష్ట్రం హైదరాబాదులో జరగనున్న విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఎంఎస్ఎఫ్ మండల నూతన ఉపాధ్యక్షునిగా మల్లావరపు సన్నీని నియామకం చేసినట్లు రాజశేఖర్ తెలిపారు.

అక్షరాస్యత శాతం పెంచేందుకు చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీవో సీతారామయ్య

శావల్యాపురం: అక్షరాస్యత శాతం పెంచేందుకుగాను ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బడిబయట పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమంతో పాటు జగనన్న తోడు 7వ విడత పథకంపై విద్యాశాఖ అధికారులు, సచివాలయ వేల్ఫేర్ సహాయకులు, వైఎస్సార్ క్రాంతి పథకం అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో 0-8 నుంచి 18 సంవత్సరాల లోపు కల్గిన చిన్నారులను 1174 మందిని గుర్తించామని, సచివాలయ వేల్ఫేర్ సహాయకులు, వలంటీర్లు, సీఆర్‌పీలు సమన్వయంతో గుర్తించిన చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి వారందరు బడిలో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే చిరు వ్యాపారులు జగనన్న తోడు 7 విడతలో భాగంగా 366 మంది లబ్ధిదారులను రుణాలు ఇవ్వటానికి లక్ష్యంగా ఎంచుకున్నామని, అందులో భాగంగా రుణాలు సకాలంలో చెల్లించిన లబ్ధిదారులకు రూ. 13 వేలు చొప్పున రుణాలు పెంపుదల ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు మద్దికుంట సాంబశివరావు, పుసులూరి లలితాకుమారి, ఏపీయం జి.వాసుబాబు, సీసీ ఖాజావలీ పాల్గొన్నారు.

పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి



పౌష్టికాహారం అందజేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, కౌన్సిలర్ అజ్మిర శారద



పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు



మాచవరంలో గర్భిణులు, బాలింతలకు కిట్లు అందజేస్తున్న సర్పంచ్ నరేష్



ముటుకూరులో పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేస్తున్న అధికారులు

గురజాల : గర్భిణులు, బాలింతలు మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని కోఆప్షన్ సభ్యుడు షేక్ పీర్ అహ్మద్ అన్నారు. మండల పరిధిలోని గంగవరం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు మంచి పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి పోషకాలతో కూడిన ఆహారం తీసుకుని మంచి బిడ్డకు జన్మనివ్వాలన్నారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతను సీడీపీఓ కార్యాలయం సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పేరుపోగు ఆదాం, కడియం మరియబాబు, అంగన్వాడీ, ఆరోగ్య శాఖ ఎఎన్ఎం,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పోషకాహార కిట్ల పంపిణీ

కారెంపూడి: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్స్‌ను మండలంలోని చినగార్లపాడు గ్రామంలో శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ బద్దూరి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ పుల్లారెడ్డి చేతుల మీదగా గర్భిణులు, బాలింతలకు పోషకాహార కిట్స్‌ను స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పంపిణీ చేశారు. బియ్యం, కంది పప్పు, పామాయిల్, రాగి పిండి, అటుకులు, బెల్లం, చిక్కి, ఖర్జూరతో పాటు నెలకు పాలు 5 లీటర్లు, కోడి గుడ్లు 25 అందిస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ పోషకాహారం వల్ల గ్రామీణ ప్రాంత గర్భిణులు, బాలింతలు రక్త హీనత లేకుండా ఆరోగ్యకరంగా ఉండగలుగుతున్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా అవకతవకలకు ఆస్కారం లేకుండా ఎవరికి వచ్చిన కిట్లను వారి ఇళ్లకే పంపే ఏర్పాట్లు ప్రభుత్వం చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుంకర డేవిడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు వాసురెడ్డి, నాగిరెడ్డి, నర్సిరెడ్డి, అంగన్‌వాడీ సూపర్ వైజర్ అనంతలక్ష్మి పాల్గొన్నారు.

పౌష్టికాహారం కిట్ల పంపిణీ

పిడుగురాళ్ల: తల్లీబిడ్డ శ్రేయస్సు కరంగా ఉండటమే భవిష్యత్‌కు ఎంతో మేలు చేకూరుతుందని వైఎస్సార్ సీపీ బలంగా నమ్మి వారికి పౌష్టికాహారం అందజేస్తోందని మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలు ఆనందంగా జీవించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పించారని, ఆ దిశగానే అంగన్‌వాడీలను ప్రత్యేక దృష్టి సారించి వారికి పౌష్టికాహారం అందజేస్తున్నారని, చిన్నారుల భవిష్యత్‌ను చిన్ననాటి నుంచే పునాది బలంగా ఉండేలా చేస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అజ్మిర శాదర, అంగన్‌వాడీ కార్యకర్త, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

మాచవరం: గర్భిణులు, బాలింతలు రక్తహీనతకు గురి కాకుండా ఉండేందుకు ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా పౌష్టికాహార వస్తువులను అందజేయడం జరుగుతుందని సర్పంచ్ రాగిడి నరేష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన మాచవరం అంగన్‌వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా టేక్ హోం కిట్లును శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ , అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం కిట్ల పంపిణీ

దుర్గి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల క్షేమం కోసం చేపట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గొంది నాసరయ్య అన్నారు. శుక్రవారం గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీటీసీ పసుపులేటి వెంకట్రామయ్య మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలందించాలని మంచి ఉద్దేశ్యంతో వారి ఇంటి వద్దకే పోషకాహారాన్ని పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలు లేవన్నారు. అంగన్‌వాడీ టీచర్ల ప్రత్యేక శ్రద్ధ వహించి టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర నాగేంద్రం, వైఎస్సార్ సీపీ నాయకులు తోటకూర నాగేశ్వరరావు, కొల్లి హనుమయ్య, కట్టెబోయిన రవి, పుట్ట మారుతి, పులిమెల అన్నయ్య, విద్యా కమిటీ చైర్మన్ పులిమెల మాణిక్యం, మార్కు యేసయ్య, మరియదాసు, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదేవి, విమలకుమారి, సంపూర్ణ, రెబ్కాబాయి, సునీల, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.